# పెళ్ళయింది...

## కందుకూరి వెంకట మహాలక్ష్మి

"నాన్నా! ఈ ఉత్తరం క్షేమసమాచారాలతో మొదలెట్టకుండా నా బాధలతో మొదలెడుతున్నందుకు మన్నించండి. నా బాధలు నాచేతిలా ప్రారంభించేలా చేస్తున్నాయి. నాన్నా! నా జీవితం చావు బ్రతుకుల మధ్య వేలాడుతున్నట్లుంది. మరో విధంగా చెప్పాలంటే దిన దినగండంలాగుంది. మన దేశంలో జరుగుతున్న కట్నాల మారణహోమంలో నన్నుకూడా త్వరలోచేర్చుకోవచ్చు.

ఏదో ఓ రోజు నా భర్త అయినా నన్ను హత్య చెయ్యొచ్చు. లేదా జీవితంమీద విరక్తిపుట్టి నేనే ఏ ఆత్మహత్య అయినా చేసుకోవచ్చు. ఇందులో ఏ ఒక్కటి జరిగినా ఆశ్చర్యపడకండి నాన్నా!

పెళ్ళయిన ఏడాదిపాటు మీ అల్లుడు రంగు బయట పడలేదు. ఎంతో ఉత్తముడనుఉన్నాం. తరవాత నుంచీ నెమ్మదిగా ఆయన అసలు రూపం బయటపడింది. ఈమధ్య అది మరీ ఎక్కువయింది. వారం రోజులుగా 'నీ బాబునడిగి మారుతీ డీలక్సు కారు పట్రా' అంటూ హింసిస్తున్నారు. పైగా 'ఇంటర్ పాసయిన నిన్ను నా పీకలకి గుదిబండలా నీ బాబు కట్టాడు. అందమైన పిల్ల భార్యగా రావాలనుకునే వాడిని. నీలాంటి కోతి మొద్దు నా ఖర్మకొద్దీ దొరికింది. జీవిత మంతా నీతో బ్రతకాలి. నీవల్ల నాకు ఏ కోరికా తీరలేదు. కనీసం నీ బాబు నాకు కారిస్తే నిన్ను ఎలాగో భరిస్తాను. నాకు కారుమీద తిరగాలని ఎప్పటి నుంచో కోరికగా వుంది. అదన్నా తీర్చమని చెప్పు' అంటూ రోజూ నస పెట్టడమే కాకుండా ఏదో కారణంగా తిట్టడం, కొట్టడం కూడా చేస్తున్నారు.

నాన్నా నీ గుమాస్తా ఉద్యోగంలో డీలక్సు మారుతీ కొనలేవని తెలుసు. నా పెళ్ళికి, వీళ్ళకిచ్చిన కట్నానికి నువ్వు ఎంత అప్పు చేశావో తెలుసు. అదింకా తీరలేదు. ఇంక కారెలా కొనగలవు? మీరు పిల్లలు సుఖపడాలని కుటుంబాలు, సాంప్రదాయాలు అంటూ అన్నీ చూసి పెళ్ళి చేస్తారు. కుటుంబాలు, సాంప్రదాయాలకన్నా ముఖ్యమైనది పిల్లాడి గుణగణాలు. పెళ్ళాన్ని ఎంత ఆప్యాయంగా చూసుకుంటాడన్నది ముఖ్యం.

నా జీవితం నరకప్రాయం అయింది. చెల్లాయినైనా సాంప్రదాయాలన్న గోతిలో తొయ్యకుండా భార్యని ఆప్యాయంగా చూసుకునే పిల్లాడికిచ్చి పెళ్ళి చెయ్యండి. అంతకంటే మరేం రాయలేను నాన్నా!

ఈ ఉత్తరానికి జవాబు రాయకండి. నన్ను చూడటానికి అసలేరావద్దు. నా బాధలు కళ్ళారా చూస్తేగుండె పగిలిపోతుంది. నన్ను తిట్టనిరోజు, కొట్టని రోజూ వుంటే అదే నాకు పండుగరోజు. దయచేసి నా ఖర్మానికి నన్నొదిలెయ్యండి. బహుశా ఇదే నా ఆఖరి ఉత్తరం కావచ్చు. అమ్మకి నీకు నా ఆఖరి నమస్కారాలు.

ఇట్లు
మీ హైమ

భుజంగరావు కళ్ళంట కారుతున్న నీళ్ళని కండువాతో తుడుచుకున్నాడు. అది చూసిన మంగతాయారు "ఏమయిందండీ. ఎవరి దగ్గరనుంచా ఉత్తరం?" అంటూ భర్త చేతిలోంచి హైమ రాసిన ఉత్తరం తీసుకుని చదివి ఘొల్లుమంది.

తల్లి ఏడుపు విని లోపలినుంచి పరిగెత్తుకొచ్చిన... బిందు, మాధవీలు తల్లి చేతిలో వున్న ఉత్తరం చదివి మౌనంగా లోపలికెళ్ళిపోయారు.

"ఏమండీ! ఒక్కసారి వెళ్ళి అమ్మాయిని చూసి రండి. నా ప్రాణం కొట్టుకుంటోంది. ఉత్తరం రాయొద్దని రాసింది. ఎలాగుందో? ఏదన్నా చెప్పి చూసి, వాళ్ళ సంసారం చక్కదిద్దగలిగే ఉపాయం వుంటే చూడండీ! లేదా పిల్లని తీసుకునయినా వచ్చెయ్యండీ! పిల్ల బ్రతికుంటే చాలు" అంటూ ఏడుస్తున్న భార్యవైపు జాలిగా చూస్తూ, సంచీలో ఓ తువ్వాలూ, పంచా షర్టు

వేసుకుని కాకినాడకి బయలుదేరాడు భుజంగరావు.

బస్సు దిగి రిక్షా బేరమాడి కూతురింటి అడ్రస్ చెప్పాడు.

బస్సెక్కిన దగ్గరనుంచీ భుజంగరావు మదిలో సవాలక్ష ఆలోచనలు. 'హైమ వద్దని రాసినా వెళ్తున్నాను. అల్లు డుంటే ఏమంటాడో? నన్ను నిలబెట్టి కారుకావాలని అడిగితే ఏం జవాబు చెప్పాలి? నా కష్టాలు, ఇబ్బందులూ చెప్తే వింటాడా? నా స్తోమత తెలిసి, పిల్లని చూసుకుని పెళ్ళి చేసుకుని, ఇప్పుడు పిల్లకి డిగ్రీ లేదని, నలుపని బాధించడం ఏమిటి? నేనేం దాచలేదే! పదివేలకి మించి కట్నం ఇవ్వలేనని ముందే చెప్పానే- మరిప్పుడు ఈ పేచీ ఏమిటి? ఏదో చిన్న వస్తువు అయితే అప్పో సొప్పో చేసి సర్దుదును. లక్షలుపెట్టి కారు ఎలా కొనగలను? అయినా నా ముఖం చూసి ఎవడంత అప్పిస్తాడు?''

''బాబయ్యా! ఒంటి మావిడికాడకొచ్చేసామండీ. ఏ ఇల్లండీ?'' అన్నరిక్షా అతని మాటలకి ఈ లోకంలోకి వచ్చి ''ఇక్కడ ఆపు నే వెళ్తా'' అంటూ రిక్షా దిగి, అతనికి డబ్బిచ్చి 'అల్లుని ఎదుటికి ఎలా వెళ్ళాలి? ఏమని పలక రించాలి?' అని భయపడుతూ అడుగులో అడుగేసు కుంటూ కూతురింటి గేటు తెరిచాడు.

''ఏమండీ కొట్టకండీ! ఒక్కసారి ఆలోచించండి! మా నాన్నకి నా తరవాతింకా ఇద్దరాడపిల్లలున్నారండీ. మీకు కారెలా కొనివ్వగలరండీ? నా పెళ్ళికే చాలా అప్పు చేశాడు. వెనక ఆస్తేంలేని బీద గుమస్తా అండీ. కావాలంటే నన్ను వదిలిపెట్టేసయినా, చంపేసయినా కారివ్వగలవాడి కూతుర్ని మళ్ళీ పెళ్ళి చేసుకోండీ! నన్నిలా హింసించ కండీ, ఇంక ఈ దెబ్బలు భరించలేనండీ'' అంటూ ఏడుస్తోన్న హైమ గొంతువిన్న భుజంగరావు తలుపు తట్టకుండానే శిలలా నిలబడిపోయాడు. గుండెలు ఎవరో పిండేస్తున్నట్లుందతనికి. ఇరవై ఏళ్ళకి పైగా ఎంతో ముద్దుగా పెంచుకున్న కూతురిని ఇలాంటి కిరాతకుడికా అప్పగిస్తా! అని బాధపడసాగాడు.

''ఇదిగో చూడవే! నిన్ను చంపను-అలా అని బ్రతక నీయనుకూడా! ఆఖరికి నీ పుట్టింటికి కూడా పంపను.

## నేతల కవితలు

### గుండెలు తీసిన మొనగాడు

ఎండిపోయాడు
తిండిలేక కాదు నేతల
అండలేక
భారీకాయానికి
బానపొట్ట బహుమతి
షష్టిపూర్తి మహోత్సవ
సంబరాల సంపాదన
తరువుల్ని తరుణుల్ని
తలలు నరుకుతూన్న
మానవుల్ని చూసి సూర్యుడు
మండిపడుతున్నాడు
బడుగుల బాగుకోసం
పైసాల వర్షం కురిపిస్తూంటే
గొప్పోళ్ళు అడ్డుపడుతున్నారు
గొడుగుల్లా పైకి లేచి
తారాజువ్వల్లా పైకెగిరి
ధరలు దిగిరానంటున్నాయ్!
ధనికులు మౌనం పాటిస్తే
పేదలు దిక్కులు చూస్తున్నారు
అసలు నకిలీల తేడా తెలీక
అమాయకులు మోసపోతున్నారు
అసాధ్యులు ఆ డబ్బుల్తో
అందలాలెక్కి ఊరేగుతున్నారు
దౌర్జన్యం మీసం మెలేస్తూ
దర్జాగా బతుకుతూంది
మంచితనం మంచానపడి
మనుగడకై ఎదురుచూస్తుంది
నోరెత్తకుండా న్యాయం
నోట్లో నోట్ల కట్టలు
ఖైదీల్లో మగ్గుతూన్న
పేదల శవాల గుట్టలు

తిరువీధుల జగన్మోహనరావు

నాకు నీ బాబు కారిచ్చేదాకా నిన్ను ఇలాగే చిత్రహింసలు పెడతాను. గట్టిగా మాట్లాడేవంటే కాల్చి వాతలెడతాను. ఇంకా గట్టిగా ఏదన్నా అంటే కరెంట్ తీగల్తో కాలుస్తా... ఎలా కారు తేవో చూస్తా... ఊ... ఇప్పుడే రాసి కారు తెప్పించు. లేదా ఇలా రోజూ అంగుళం, అంగుళం చంపుతా'' అంటూ మరో రెండు గుద్దులు గుద్దడం విన్న భుజంగరావు ఇంక తట్టుకోలేక ''అమ్మా హైమా!'' అంటూ తలుపుమీద చిన్నగా చప్పుడు చేశాడు. తన రాకతోనయినా అల్లుడు కొట్టడం మానేస్తాడన్న ఆశతో.

కొద్దిసేపటికి తలుపు తెరిచిన కూతురి రూపాన్ని చూసి గొల్లుమని ఏడవాలనుకున్న భుజంగరావు కూతురు వద్దని సౌజ్ఞ చెయ్యడంతో, గుండెల్లోనే బరువు నంతా దాచుకుని, పక్కనే వున్న అల్లుడిని తెచ్చిపెట్టుకున్న ఆప్యాయతలో సాదరంగా పలకరించాడు.

ముభావంగా మామగారడిగిన మాటలకి సమాధాన మిచ్చి 'మంచినీళ్ళు తాగుతారా? బాగున్నారా?' అనయినా అడక్కుండా బైటికెళ్ళిపోయాడు అల్లుడు వికాస్.

కూతురి జీవితాన్ని కళ్ళారా చూసిన భుజంగరావు గుండె తరుక్కుపోయింది. హైమ భర్త గురించి చెప్పిన దుర్మార్గాలన్నీ విని తన వెంట వచ్చెయ్యమని బ్రతిమాల సాగాడు.

## సిగ్గు

**వ**లువలకు
విలువలు తగ్గి
వనిత సిగ్గు
మాయమైంది

## నిజం

**న**లుగురితో
చేయకువైరం
చివరకు తోడు
వారే నిజం!

## యుద్ధం

**ఆ**కలి పై చెయ్
యుద్ధం
ఈర్షతో కాదు
మైత్రితో!!

## స్వార్థం

**ప్రే**మా, ఆప్యాయతలతో
యుద్ధం చేస్తే
మాయమయ్యేది

## గొడుగు

**ఎం**డా, వానల
బాధలు తీర్చేది
ఎదిగే వారికి
స్ఫూర్తిదాత

## ఆడపిల్ల

**పిం**డంలో పాపని
తెలిస్తే గండం
కడుపులోనే
అశ్రుఘోష

## మనస్సు

**ని**ర్మలంగా
వుంచితేనే
జీవితం
లేకుంటే
ఎడారే

## జాబిలి

**త**నలో నీళ్ళున్నాయని
భయపడుతోంది
ప్లాటైపోతానేమోనని!

55

54

## భయం

మానవ బాంబుల
నరమేథం చూస్తూ
భయమేస్తోంది
బ్రహ్మకు

## కబ్జా

గ్రహాలన్నీ
వణుకుతున్నాయ్
మానవచేతుల్లో
కబ్జా అవుతామేమోనని!

## రంగు

అడవిలో
ఆకుల రంగులు
మారాయి
తుపాకీ తూటాలకు

## జాడ

వన్యమృగాల
జాడలేదు
మానవమృగాల
తాకిడికి

## మినీ కవిత

అక్షరాలు కొన్నే
భావాలెన్నో
అదే కదా
మినీ కవిత

ఈవేమన

''నాన్నా! నేను ఇల్లు విడిచి వస్తే లోకం నానా మాటలూ ఆడుతుంది. మీకింకా ఇద్దరాడపిల్లలున్నారు. నావల్ల వారి పెళ్ళిళ్ళూ కష్టమవుతాయి. నా ఖర్మానికి నన్నిలా వదిలెయ్యండి. అని గోలపెడుతున్న కూతుర్ని ఓదార్చడం తప్ప ఏం చెయ్యలేని నిస్సహాయతతో వచ్చినప్పటికంటే రెట్టింపు బరువెక్కిన గుండెలతో, బెంగతో రిక్షా ఎక్కుతున్న భుజంగరావుతో ''నాన్నా నాలాంటి పాపిష్టి బ్రతుకు మరెవ్వరికీ వద్దు, బిందు, మాధవిలకి మాత్రం వారికి నచ్చిన వాళ్ళని, వాళ్ళని కోరి చేసుకుంటానన్న వారికి ఇచ్చి పెళ్ళి చెయ్యి. తల్లిదండ్రుల్ని చూసి కాదు. కులం, మతం అన్నది మర్చిపోయి, భార్యని ప్రేమగా చూసుకునే వాడికి ఇచ్చి చేస్తే, తిండికి లేక పోయినా, వాళ్ళు ఒకటై ఆనందంగా బ్రతుకుతారు.

నన్ను చూసారుగా? నాలాంటి బ్రతుకు మరెవ్వరికీ వద్దు నాన్నా! మరెవ్వరికీ వద్దు...'' అంటూ కళ్ళనీళ్ళతో తండ్రిని సాగనంపింది.

'నిజమే కుటుంబం, సాంప్రదాయం' అంటూ వెతికి, వెతికి మరీ చేశాను. ఏం సుఖపడుతోంది హైమ? బిందుని హైమ పెళ్ళిలో వికాస్ స్నేహితుడు చూసి పెళ్ళి చేసుకుంటానంటే అతని కులం కాదని ఇవ్వనన్నాను. మరి కులం, గోత్రం, శాఖ, కుటుంబం అంటూ అన్నీ చూసి చేసిన హైమని ఆ కులాలు, గోత్రాలు ఏం సుఖ పెడుతున్నాయి?

వికాస్ స్నేహితుడు ఆశ చావక మళ్ళీ వచ్చి 'బిందుని వివాహం చేసుకుంటాను నాకు కానీ కట్నం వద్దు సింపిల్‌గా పెళ్ళి చెయ్యం'డని అడిగితే అతనిమీద నిప్పు తొక్కిన కోతిలా ఎగిరిపడ్డాను. అంతేకాదు... అతనిదీ ఈ వూరే కావడంతో ఎక్కడన్నా బిందుని కలిసి ఆమెని తీసుకెళ్ళి ఏ రిజిస్ట్రీ మేరేజయినా చేసుకుంటాడేమో అన్న భయంతో వెంటనే బిందుని చదువు మాన్పించి ఇంట్లోంచి కదలకుండా చేశాడు.

తనీనాడు చేసిన తప్పు ఫలితం ఇప్పుడు తెలిసొస్తోంది. ఇక బిందు, మాధవిల జీవితాలు హైమ బ్రతుకులా కాకూడదు. వారికి నచ్చిన వారికిచ్చి చెయ్యాలి... వాళ్ళు సుఖపడాలి. అప్పుడే మాకూ సంతోషం, నిశ్చింత'' అనుకుంటూ ఇల్లు చేరాడు.

భార్యతో హైమ సంసారం గురించి చెప్పి బాధపడటంతోబాటు బిందు, మాధవిల పెళ్ళిళ్ళ గురించి తను తీసుకున్న నిర్ణయం కూడా చెప్పాడు. మంగతాయారు మౌనంగానే అన్నీ విని కన్నీళ్ళతో తలూపింది. ఆమెకి కూడా భర్త చెప్పిన దాంట్లో తప్పులేదనిపించింది.

బిందు వినోద్‌ల వివాహం పెద్దల సమక్షంలో ఉంగ

రాల, దండల మార్పులతో సింపిల్‌గా ముగిసింది.

''ఇంటికి పెద్దల్లుడివి బాబూ! నీ స్నేహితుడికే ఇచ్చి బిందు వివాహం చేస్తున్నాను. హైమని తీసుకుని తప్పక రావాలి'' అని రాయగానే, వెంటనే హైమని తీసుకుని బిందు పెళ్ళికొచ్చిన అల్లుడిని చూసి ఓ పక్క ఆనంద పడుతున్నా, ఏ క్షణాన కారుకోసం పేచీపెడతాడో, ఏం అల్లరిపెడతాడో అని భుజంగరావు, భార్య ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకునే కూర్చున్నారు.

ఉక్కకి రాత్రి నిద్రపట్టక పెరటివైపుకి వెళ్ళిన భుజంగ రావుకి దొడ్లో కూతుళ్ళిద్దరి గొంతులు, అల్లుళ్ళిద్దరి నవ్వులు వినపడగానే ఒక క్షణం ఆగి ఆనందంతో పులక రించిపోయాడు. గబగబా లోపలికెళ్ళి ''లేవే మంగ తాయారూ!చిన్నల్లుడి రాకతో పెద్దల్లుడిలో కూడా ఎంతో మార్పు వచ్చిందే! పెళ్ళికొచ్చి ఎంత గొడవ చేస్తాడో అని హడిలిపోయామా? చూడు ఎలా కిలకిలా నవ్వుతూ నలు

## వింతకాంతులు

**దీ**పాల వెలుగులో
వింత గొల్పుకాంతులు
దీపావళి శోభలో
ఎన్నెన్నో! మరెన్నో!!
మతాబులు వెలిగించి
మమతలు పండించే
కూతురి కనుసన్నల్లో
కోటి ప్రభల కాంతి!!
చిచ్చుబుడ్డి వెలిగించి
చచ్చుబుద్ధి వినిపించే
అల్లుడు - హీరో ముఖాన
అచ్చమైన జీరో కాంతి!!
తారాజువ్వల - సిసింద్రీలు
టపాసుల చిటపట్లో
మామగారి మనస్సున
ఢాం! ఢాం!
ప్రేలుడు కాంతి!!

వై.కె.మూర్తి

## నేటికవిత

**మొ**న్నవాడిని
చప్పట్ల వర్షంలో ముంచేశారు!
ఈరోజు వాడు
చేతులు కాల్చుకున్నాడు
కవితాసంపుటి అచ్చేయించి!!

లలితామానస

గురూ కబుర్లాడుకుంటున్నారో. రా... రా... అల్లుళ్ళ, కూతుళ్ళ ముచ్చట్లు విందువుగాని'' అంటూ భార్య చెయ్యి పట్టుకుని దొడ్డివైపుకి తీసుకెళ్ళి పక్కగా నిలబడి ఆనందించసాగారు.

''బావా!చాలా చాలా థేంక్సు బావా! నీ ధర్మమా అని మా పెళ్ళయింది. మంచి డ్రామా ఆర్టిస్టువనుకో! లేదంటే నాన్న ఈ పెళ్ళికి ఒప్పుకునుండే వారా?'' బిందు గొంతు.

''అవును తల్లీ! నీ బావే అంతా చేసేసినట్లు పొగుడు తున్నావు. నాన్నకి ఉత్తరం రాసింది ఎవరు? నాన్నని గేటు దగ్గర చూసి లోపల చావుతన్నులు తిన్నట్లుగా నటించిం దెవరు? అంతా మీ బావే చేసినట్లు తెగ మెచ్చుకుంటు న్నావు...'' హైమ గొంతు.

''లేదండీ వదినగారూ! నేను మీ ఇద్దరికీ థ్యాంక్సు చెప్తాను. మీరిద్దరూ మాంచి డ్రామా ఆర్టిస్టులని నేను బిరుదులివ్వదలిచాను. మీరెంతో కట్టుగా ఎక్కడా మామ గారికి అనుమానం రానీకుండా చాలా చక్కగా నాటకం ఆడబట్టే మా పెళ్ళింత త్వరగా జరిగింది. లేదంటే అసలు మా పెళ్ళే అయ్యేది కాదు'' వినోద్ గొంతు.

''వినోద్! ఈసారి మీ దంపతులిద్దరూ మరో నాటకం ఆడి మాధవి పెళ్ళికూడా ఇలాగే చేయించాలి. ఇప్పటి నుంచే బాగా రిహార్సిల్స్ వేసుకోండి'' అని వికాస్ అనగానే అంతా ఒక్కసారిగా నవ్వడం విన్నభుజంగరావు, మంగ తాయార్ల బుర్రలు గిర్రున తిరిగిపోసాగాయి.

జరిగిందెలాగా జరిగింది. ఇంక ఏమనుకునీ లాభం లేదు, ఏదో వాళ్ళు బాగుండి, ఆనందంగా వుంటే అంతే చాలు అని లోలోపల అనుకుని, పిల్లల, అల్లుళ్ళ ఎదుట పడితే ఎక్కడ తమ పరువుపోతుందో, ఎక్కడ లోకువయి పోతామో! అన్న భయంతో మెల్లిగా అడుగులో అడుగేసు కుంటూ లోపలికి జారుకున్నారు భార్యా, భర్తలు. ■